---

ఓ చెలియా నా ప్రియ సఖియా చెయ్ జారెను నా మనసే

ఏ చోట అది జారినదో ఆ జాడే మరచితినే

నీ అందెలలో చిక్కుకుంది అని నీ పదముల చేరితినే

ప్రేమంటే ఎన్ని అగచాట్లో మనకలయిక తెలిపినదే

నా గుండెలలో ప్రేమ ప్రవసమై ఇరు కన్నులు నోలెనులే

 ఓ చెలియా

ఈ పూట చెలి నా మాట ఇక కరువై పోయెను లే

అధరము ఉదరము నడుమన ఎదో అలజడి రేగెనులే

వీక్షణ లో నిరీక్షణ లో అర క్షణమొక యుగమేలే

చూపులన్నీ వెంటాడినట్టు మది కలవరమాయెనులె

ఇది స్వర్గమా నరకమా ఏమిటో తెలియదులే

ఈ జీవికి జీవన మనరణము నీ చేతిలో ఉన్నదిలే

 ఓ చెలియా

కోకిలమ్మ నువ్వు సై అంటేనే పాడెను సరిగమలే

గోపురమా నిను చేరుకొని సవరించేను నీ కురులే

వెన్నెలమ్మ నీకు జోల పాడి కాలి మెతికెలు విరిచేనే

నీ చేతి చలిగాలులకి తెరా చాపి నిలిచేనే నా ఆశల ఊసులే చెవిలోన చెబుతానే

నీ అడుగుల చెరగని గురుతులే ప్రేమ చరితలు అంటానే

 ఓ చెలియా



Contributed By: Devadasu Gorrela

www.telugulyrics.org